
3

www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

సోమవారం 03, నవంబర్ 2025 | పేజీలు 4

# జూబ్లీహిల్స్ లో ప్రచార జోరు

## రోజు రోజుకీ వేగం పెంచుతున్న నవీన్ యాదవ్

**జూబ్లీహిల్స్ నేటి ఫోకస్ న్యూస్ నవంబర్ 2:**

ప్రముఖ సినీ నటుడు సుమన్..తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు రమ్య రావు లతో కలిసి వెంగల్ రావు నగర్ డివిజన్ యాదగిరి నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ప్రజలు మార్పు కోసం ఎదురుచూస్తున్నారు. అభివృద్ధి పనులు ఆగిపోయిన ఈ ప్రాంతంలో తిరిగి చైతన్యం తీసుకురావగలిగేది కాంగ్రెస్ ప్రభుత్వమే. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మళ్లీ అభివృద్ధి దిశగా సాగుతోంది. ఆ మార్పులో జూబ్లీహిల్స్ కూడా భాగస్వామ్యం అవుతుందని నవీన్ యాదవ్ అన్నారు ప్రజలతో కలిసి మమేకమై వారి సమస్యలు తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని నవీన్ యాదవ్ హామీ ఇచ్చారు సుమన్, మనోహర్ రెడ్డి, మైనంపల్లి హనుమంతరావు లు మాట్లాడుతూ.. నవీన్ యాదవ్ యువ నాయకుడు, ప్రజల మనసు గెలుచుకున్న నాయకుడు. ఆయన విజయం అనేది జూబ్లీహిల్స్ ప్రజల విజయం అవుతుందని పేర్కొన్నారు ఈ యొక్క ప్రచారంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థికి ఆత్మీయ స్వాగతం పలికారు జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పతాకం ఎగరడం ఖాయం అన్న నమ్మకంతో నవీన్ యాదవ్ ప్రచారాన్ని మరింత వేగవంతం చేస్తున్నారు


2





## జూబ్లీహిల్స్ లో అన్ని ఆలయాల్లో పూజలు నిర్వహించిన

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి


2


2

## మహిళల వరల్డ్ కప్ విజేత భారత జట్టుకు శుభాకాంక్షలు తెలిపిన:

## ఝాన్సీ యశస్విని రెడ్డి



## జూబ్లీహిల్స్ ప్రార్థన మందిరాల్లో పాల్గొన్న

## వర్ష యాదవ్


3

### జూబ్లీహిల్స్ లో అన్ని ఆలయాల్లో పూజలు నిర్వహించిన

# ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**జూబ్లీహిల్స్ నేటి ఫోకస్ న్యూస్ నవంబర్ 2:** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని బోరాబండ ప్రాంతంలో ఉన్న సమిష్టి దేవాలయాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిపర వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ప్రత్యేకంగా హాజరై వివిధ ఆలయాల్లో పూజలు చేసి దేవతల ఆశీర్వాదం పొందారు ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫససుద్దీన్ పాల్గొన్నారు.. బోరాబండలో అన్ని దేవాలయాలు ఒకే ప్రాంగణంలో ఉండడం విశేషం. అక్కడ ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, ఆంజనేయ స్వామి ఆలయం, శివాలయం, సాయిబాబ ఆలయం, అమ్మ వారి ఆలయం సహా పలు దేవాలయాల్లో పూజలు జరిపి, ప్రత్యేకపూజలు చేశారు.. తరువాత వారు స్థానిక భక్తులతో కలిసి అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా ప్రసాదం పంచారు. వారితో పాటు అన్నప్రసాదం స్వీకరించారు, భక్తులు, స్థానిక నాయకులు ఎమ్మెల్యే గారిని ఆత్మీయంగా స్వాగతించి, వారి సేవా కార్యక్రమాలను ప్రశంసించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొని భక్తిపర వాతావరణాన్ని మరింత అలంకరించారు

## మహిళల వరల్డ్ కప్ విజేత భారత జట్టుకు శుభాకాంక్షలు తెలిపిన: ఝాన్సీ యశస్విని రెడ్డిలు





**పాలకుర్తి నేటి ఫోకస్ న్యూస్ నవంబర్ 2:** వన్డే ప్రపంచ కప్ 2025 ఫైనల్‌లో, భారత మహిళల క్రికెట్ జట్టు అద్భుత ప్రదర్శన చేసి దక్షిణాఫ్రికాను ఓడించింది. వన్డే ప్రపంచకప్‌ను టీమిండియా కైవసం చేసుకుంది. ఈ చారిత్రాత్మక విజయం తర్వాత భారత హార్మాన్ ప్రిత్ కౌర్ సేన క్రికెట్ జట్టుకు అభినందనలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా మహిళల క్రికెట్ జట్టుకు ఉమెన్ ఎంపవర్మెంట్ తెలుగు అసోసియేషన్ ఫౌండర్%డ% టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ %డ% పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మరియు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విన్ రెడ్డి లు తమదైన ప్రత్యేక శైలిలో సంతోషాన్ని వ్యక్తం చేస్తూ.. హార్మాన్ ప్రిత్ కౌర్ సేన కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత మహిళల క్రికెట్ జట్టు విజయం సాధించి చరిత్ర సృష్టించారు అని అన్నారు దేశం గర్వపడేలా విజయం సాధించారన్నారు, ఈ విజయం కొత్తతరం క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తుందని వారన్నారు, మహిళలైన మేము ఇందుకు గర్వపడుతున్నామని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు





# రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**18 మంది దుర్మరణం..**

**రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం**

**ఆగి ఉన్న ట్రక్కును ఢీకొట్టిన యాత్రికుల టెంపో ట్రావెలర్**

**ఈ దుర్ఘటనలో 18 మంది అక్కడికక్కడే మృతి**

**మరో ఆరుగురికి తీవ్ర గాయాలు, ఆసుపత్రికి తరలింపు**

**కొలాయత్ జాతర నుంచి తిరిగి వస్తుండగా ఘటన**

**ప్రమాదంపై రాజస్థాన్ ముఖ్యమంత్రి దిగ్భ్రాంతి**

**జోధ్‌పూర్, నేటి ఫోకస్ న్యూస్**

రాజస్థాన్‌లో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జోధ్‌పూర్ జిల్లాలో యాత్రికులతో వెళుతున్న ఓ టెంపో ట్రావెలర్, రోడ్డు పక్కన ఆగి ఉన్న ట్రక్కును బలంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో 18 మంది అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జోధ్‌పూర్‌లోని సుర్‌సాగర్ ప్రాంతానికి చెందిన కొందరు యాత్రికులు బికనీర్ జిల్లాలోని కొలాయత్ జాతరకు వెళ్లి టెంపో ట్రావెలర్‌లో తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో ఫలోడి సబ్–డివిజన్‌లోని మటోడా ప్రాంతం సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో వాహనం అతివేగంతో ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. తెల్లవారుజామున వెలుతురు తక్కువగా ఉండటంతో డ్రైవర్ రోడ్డు పక్కన నిలిపి ఉంచిన ట్రక్కును గమనించలేకపోయి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

ప్రమాదం ఎంత తీవ్రంగా ఉందంటే, టెంపో ట్రావెలర్ ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది. సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించగా, మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు. మృతులను గుర్తించి, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈ దుర్ఘటనపై రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. “ఫలోడిలోని మటోడా ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణనష్టం జరగడం అత్యంత విషాదకరం, హృదయ విదారకం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సాన–ుభూతి. గాయపడిన వారందరికీ మెరుగైన చికిత్స అందించాలని జిల్లా పరిపాలన అధికారులను ఆదేశించాను. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను” అని ఆయన ‘ఎక్స్’లో పేర్కొన్నారు.

ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకునేందుకు రెండు వాహనాలకు మెకానికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం: చింతల నిర్మలారెడ్డి

## నవీన్ యాదవ్ విజయం ఖాయం

## ప్రజల మద్దతు ఆయనకే



**హైదరాబాద్, నవంబర్ 2 (నేటి ఫోకస్ న్యూస్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల హోరులో కాంగ్రెస్ శిబిరం మరింత ఉత్సాహంతో దూసుకెళ్తోంది. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు చింతల నిర్మలారెడ్డి ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ం "ప్రజల ఆశయాలను నెరవేర్చగల నాయకుడు నవీన్ యాదవ్. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడానికి సమయం ఆసన్నమైంది. అభివృద్ధి %-% సంక్షేమం రెండూ అందించే శక్తి కాంగ్రెస్‌కే ఉంది" అని అన్నారు. ప్రజలతో మమేకమై మాట్లాడిన నిర్మలారెడ్డి, ప్రభుత్వం చేపట్టిన పథకాల ప్రయోజనాలను వివరించారు. "జూబ్లీహిల్స్ ప్రజల మద్దతుతో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుంది. నవీన్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించి అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్లండి" అని ఆమె పిలుపునిచ్చారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు.


# దుర్గామాత ఆలయంలో చోరీ..!



## - అమ్మవారి ఆభరణాలు మాయం

**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 02**

మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్ర శివారులోని దుర్గామాత ఆలయంలో ఆదివారం తెల్లవారుజామున చోరీ జరిగిన సంఘటన స్థానికంగా సంచలనం రేపింది. ఎస్సై ప్రమోద్‌కుమార్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం ఉదయం ఆలయ పూజారి అనపురం యాకయ్య పూజలు ముగించుకొని మధ్యాహ్నం ఆలయ తలుపులు మూసి ఇంటికి వెళ్లారు. కాగా, ఆదివారం ఉదయం పూజల కోసం తిరిగి ఆలయానికి వచ్చిన ఆయన తలుపులు పగిలి ఉన్నట్లు గమనించారు. లోపలికి వెళ్లి పరిశీలించగా అమ్మవారి విగ్రహానికి అలంకరించిన సుమారు 6 గ్రాముల బంగారు పుస్తెలు (విలువ రూ.64 వేలు) మరియు సుమారు 10 తులాల వెండి హారం (విలువ రూ.16 వేలు) మాయం అయినట్లు తెలిసింది. మొత్తం చోరీ విలువ సుమారు రూ.84 వేలుగా అంచనా వేశారు. ఈ ఘటనపై ఆలయ పూజారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై ప్రమోద్‌కుమార్ గౌడ్ తెలిపారు.



# జూబ్లీహిల్స్ ప్రార్ధన మందిరాల్లో పాల్గొన్న వర్ష యాదవ్



## వారి ఆశీర్వాదం తీసుకున్న వర్షా యాదవ్

## నవీన్ యాదవ్ ను భారీ మెజారితో మెజారితో



## గెలిపించండి: వర్ష యాదవ్

**జూబ్లీహిల్స్ నేటి ఫోకస్ న్యూస్ నవంబర్ 2:** జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని బెతెస్ధా మినిస్ట్రీస్, సి.ఎస్.ఐ. చర్చి వినాయక్ నగర్, సియోన్ ప్రార్థనా మందిరం, పెనుయేల్ గాస్పెల్ మినిస్ట్రీస్, న్యూ అపోస్టోలిక్ చర్చి సంజయ్ నగర్ లలో నిర్వహించిన ప్రార్థనా కార్యక్రమాల్లో వర్షా నవీన్ యాదవ్ పాల్గొన్నారు వారి ఆశీర్వాదం తీసుకున్నారు ఈ సందర్భంగా వర్షయాథో వారి ఆశీర్వాదం తీసుకున్నారు ఈ సందర్భంగా వర్ష యాదవ్ మాట్లాడుతూ నవీన్ యాదవ్ కు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని క్రైస్తవ సోదరి సోదరీమణులను కోరారు పాస్టర్ల ఆశీర్వాదం తీసుకొని ప్రచారంలో ముందుకెళ్లారు





# పాలకుర్తి స్వామి దర్శించిన డి ఆర్ డి ఓ అధికారి మేన శ్రీను

## పాలకుర్తి పుణ్యక్షేత్రంలో దర్శనం - డి ఆర్ డి ఓ అధికారి కుటుంబ సమేతంగా పూజ

**పాలకుర్తి (నేటి ఫొకస్) నవంబర్ 2:** హనుమకొండ జిల్లా డి ఆర్ డి ఓ అధికారి గౌరవ శ్రీ మేన శ్రీను ఆదరణతో ఈరోజు పాలకుర్తి గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ పావనమైన పుణ్యక్షేత్రంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తి భావంతో దర్శనం చేసుకున్నారు. ఆలయ పరిసరాల్లోని ఆధ్యాత్మిక వాతావరణం, స్వామివారి విగ్రహాల ప్రశాంతత భక్తులకు విశేషమైన ఆత్మసాంత్వన, ఆరాధన స్ఫూర్తి కలిగిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రత్యేక సందర్భంగా స్థానిక భక్తులు, గ్రామసమాజం సాన్నిధ్యంలో ఆధ్యాత్మిక ఉత్సాహం వెల్లివిరిసింది. పాలకుర్తి శ్రీ సోమేశ్వర ఆలయం ప్రతి సంవత్సరం ప్రధాన పండుగల సందర్భంగా పెద్ద ఎత్తున భక్తజన సమూహాలు పాల్గొనే ప్రసిద్ధ శైవ క్షేత్రంగా పేరుగాంచింది.

# రైతులు ఐకెపి సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలి


## ఇండుగుల గ్రామ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు కల్లు శ్రీనివాస్ రెడ్డి

**మాడుగులపల్లి నవంబర్ 2(ఫోకస్ న్యూస్)**



రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి సెంటర్లను సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలని ఇందుగుల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,ఐకెపి ఇన్చార్జి కల్లు శ్రీనివాస్ రెడ్డి రైతులకు చూచన చేశారు. ఆదివారం మండలంలోని ఇందుగుల గ్రామంలో తిప్పర్తి ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడే ఐకేపీ సెంటర్ ను ఆయన ప్రారంభించి మాట్లాడార. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునుగోటి యాదగిరి. బాల్నే ఇంద్రారెడ్డి,తానేదారుపల్లి నాగరాజు కొడతాల సైదులు,పందిరి సతీష్ రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయం







## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

## మధురానగర్‌లో కారు గుర్తుకు మద్దతుగా బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

## ఇల్లు ఇల్లు తిరిగి ఓట్లు కోరిన బీఆర్ఎస్ శ్రేణులు, ఉత్సాహంగా పాల్గొన్న నాయకులు

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు
నవంబర్ 02

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నాయకత్వంలో హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని మధురానగర్ (బూత్ నంబర్ 139)లో బీఆర్ఎస్ పార్టీ తరపున విస్తృత ప్రచారం జరిగింది. మంగటి సునీత, గోపినాథ్‌లకు మద్దతుగా "కారు గుర్తు"కు ఓటు వేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈదురు ఐలయ్య, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని, అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెముల రఘు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆరుట్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎర్ర వెంకన్న, గ్రామ యూత్ అధ్యక్షుడు అనపురం రాజు, మండల యూత్ నాయకులు నిమ్మల కార్తీక్ యాదవ్, ఒరుగంటి మహేష్, ఈదురు అజిత్ కుమార్, సాయి, బన్ని, తెలంగాణ రాష్ట్ర యస్టీ నాయకులు సురేందర్ నాయక్, మాజీ ఎంపీటీసీ రామచందర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## జనవికాస ఆధ్వర్యంలో వికలాంగులకు సామాగ్రి పంపిణీ

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు
నవంబర్ 02

జనవికాస ఆధ్వర్యంలో ఆదివారం తొర్రూరు సెంటర్ లో కేర్ అండ్ షేర్ కార్యక్రమంలో భాగంగా చదువుకునే నిరుపేద కుటుంబానికి చెందిన15 మంది వికలాంగు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.3 వేల రూపాయల విలువ గల విద్యా సామాగ్రి,నిత్యవసర సరుకుల కిట్స్ లను అందజేశారు.ఈ సందర్భంగా సెంటర్ మేనేజర్ వై. రమ మాట్లాడుతూ వికలాంగులం అని బాధపడకుండా ఆత్మవిశ్వాసంతో బాగా చదువుకోవాలని,జీవితంలో ఒక లక్ష్యం పెట్టుకొని ముందుకు వెళ్లాలని అన్నారు,జనవికాస మీకు అన్ని విధాల సహాయం చేయడానికి ముందుంటుందని,ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎంసీ ఎం.రమ, జె.శైలజ, ఎం. శోభ,ఎం. సరిత, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సీఐ ధనుంజయ గౌడ్ ను ఘనంగా సన్మానించిన... వేముల మారయ్య

నాచారం,నవంబర్ 2 (నేటి ఫోకస్ న్యూస్):



నాచారం సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ధనుంజయ గౌడ్ ని నాచారం పోలీస్ స్టేషన్ లో బి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో ఘనంగా సన్మానించి, బోకే అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు పాండు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మరవత పనులు చేయించిన పారుపాటి

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి :మచ్చ శ్రావణ్
రాయపర్తి
నవంబర్ 02



రాయపర్తి మండలం గట్టికల్ గ్రామం కొత్త తండాకు పోయే దారిలో ఇటీవల వచ్చిన మోంథా తుఫాన్ ప్రభావం వల్లన రోడ్డు చెడిపోవగా, ఈ రోజు స్థానిక నాయకులు, తండా వాసుల వినతి మేరకు తక్షణమే స్పందించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొరం పోయించి రోడ్డు పనులను ప్రారంభించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఎనగందుల యాకనారాయణ, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, కోలా సంపత్ మండల పార్టీ నాయకులు పోగులకొండ వేణు, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, దాసరి శ్రీనివాస్, చందు లక్ష్మన్, స్థానిక నాయకులు అయిన మాజీ సర్పంచ్ చిన్నల వనజ లక్ష్మి నారాయణలి, గ్రామపార్టీ అధ్యక్షులు చిన్నల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...